


# మన దునియా

Our News Our World

RNI Number TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం






సంపుటి : 4 | సంచిక : 3 | సెప్టెంబర్ 8 మంగళవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-





బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తాతా మధును తక్షణమే చట్టసభ నుంచి డిస్మిస్ చేయాలని శాసనమండలి ఛైర్మన్‌ను కోరారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసనసభలో సోమవారం మాట్లాడిన రేవంత్ రెడ్డి.. సభాపతి స్థానానికి ఎంతో గౌరవం ఉందన్నారు. స్పీకర్‌ను గౌరవించడం చట్టసభల కనీస సంప్రదాయమని చెప్పారు. సభాపతిపై అభ్యంతరకరమైన భాషను

## ‘సర్’ ప్రక్రియలో తెలంగాణలో కోటి ఓట్లను తీసేసే కుట్ర: సీఎం రేవంత్‌రెడ్డి

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 07**

‘సర్’ పేరుతో వ్యతిరేక ఓట్లను తీసేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కోటి ఓట్లను తీసేసే కుట్ర జరుగుతోందని ధ్వజమెత్తారు. గ్రామాల్లో ఉన్నవారి ఓట్లను తొలగిస్తున్నారని మండిపడ్డారు. రవీంద్రభారతిలో కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభను ఈరోజు (సోమవారం) నిర్వహించారు. ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సారంపల్లి మల్లారెడ్డి చిత్రపటానికి సీఎం పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. తన నియోజకవర్గంలోనే 80వేల ఓట్లు తీసేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.

బీజేపీ నేతలు

(మిగతా 2వ పేజీలో..)




## అసెంబ్లీలో ఊహించని పరిణామం..
## కంటతడి పెట్టిన స్పీకర్ ప్రసాద్ కుమార్

- అసెంబ్లీలో కంటతడి పెట్టిన స్పీకర్ ప్రసాద్
- తాతా మధు వ్యాఖ్యలపై సభలో తీవ్ర చర్చ
- తాతా మధును డిస్మిస్ చేయాలని సీఎం డిమాండ్
- వ్యాఖ్యలను ఖండించిన బీజేపీ నేత మహేశ్వర్ రెడ్డి
- స్పీకర్ తల్లి ప్రస్తావనపై సీతక్క ఆవేదన



(మిగతా 2వ పేజీలో..)

## శాసనసభ కాదు.. దుశ్శాసనసభ.
## రేవంత్ సర్కారుపై కేటీఆర్ ధ్వజం!

**మన దునియా హైదరాబాద్ సెప్టెంబర్ 07**

తెలంగాణ శాసనసభలో కాంగ్రెస్ ప్రభుత్వం, నిరసనలు చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులపై పోలీసులు కిరాతకంగా వ్యవహరించారంటూ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభను కాంగ్రెస్ ప్రభుత్వం ‘దుశ్శాసన సభ’గా మార్చివేసిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన పోలీస్ బృందం కిరాతకంగా వ్యవహరించాయని ఆయన ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

(మిగతా 2వ పేజీలో..)




## బూతుల వీరుడితో చర్చకు రావాలా?

- పాలన చేతగాకే చిల్లర మాటలు..
- పురుషాంగాల దొంగలంటూ..
- ప్రతిపక్ష హోదా అపహాస్యం
- పదే పదే నా చావు కోరుతూ ప్రసంగాలు
- ఇది థర్డ్ క్లాస్ పాలన.. తెలంగాణ రైజింగ్ కాదు, ఫాలింగ్
- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తప్పనిసరిగా సభకు వెళ్లండి
- నా గురించి మాట్లాడితే పట్టించుకోకండి
- ప్రజాసమస్యలే అజెండాగా ప్రభుత్వాన్ని నిలదీయండి
- త్వరలో కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టుల బాట
- ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిలదీస్తూ లక్ష మందితో పర్యటిస్తా
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేసీఆర్
- భేటీకి హాజరైన పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడి

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## 'సర్' ప్రక్రియలో తెలంగాణలో కోటి ఓట్లను తీసేసే కుట్ర: సీఎం రేవంత్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

బరితెగించి మాట్లాడుతున్నారు..

బిహార్, బెంగాల్ విధానాన్ని ఉపయోగిస్తామని.. బీజేపీ నేతలు బరితెగించి మాట్లాడుతున్నారని సీఎం దుయ్యబట్టారు. 'సర్'కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఒక్కమాట కూడా ఎందుకు మాట్లాడట్లేదని ప్రశ్నించారు. ఈ ఓట్లతోనే 2029లో మోదీ ఓటమికి పునాది పడుతుందని చెప్పారు. ఓట్ల తొలగింపుపై అంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దేశానికి మోదీ అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి అని విమర్శించారు. మోదీ ఓటమే కమ్యూనిస్టుల గెలుపు అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు..

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు.. కేసీఆర్ క్షమాపణ చెప్పాలని అసెంబ్లీలో సీఎం రేవంత్ డిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

ఉపయోగిస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. ఇది స్పీకర్‌కు జరిగిన అవమానం మాత్రమే కాదని, సభలోని ప్రజాప్రతినిధులందరికీ జరిగిన అవమానమని అన్నారు. బీఆర్ఎస్ సభ్యులను కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌కు పిలిపించి ఉసిగొల్పి పంపడం వల్లే ఆ పార్టీ నేతలు ఈ విధంగా వ్యవహరిస్తున్నారని రేవంత్ ఆరోపించారు. సభ్యుల హక్కులను కాపాడుతున్న స్పీకర్‌ను ఉద్దేశపూర్వకంగా అవమానించారని విమర్శించారు. ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో సంయమనం పాటిస్తుందని, దాన్ని తమ చేతగానితనంగా భావించవద్దని హెచ్చరించారు. తన రాజకీయ జీవితంలో ఎన్నో సభలను చూశానని, చట్టసభల్లో ఇంత అభ్యంతరకరమైన భాషను ఎప్పుడూ చూడలేదని రేవంత్ అన్నారు. ఇలాంటి వైఖరిని క్షమిస్తూ పోతే ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రజలకు ఉన్న గౌరవం దెబ్బతింటుందని హెచ్చరించారు. మరోవైపు బీజేపీపైనా సీఎం విమర్శలు చేశారు. బీఆర్ఎస్ నేతలను కాపాడేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ)లో నిర్ణయం తీసుకున్న తర్వాతే బీజేపీ లేవనెత్తిన అంశాలపై చర్చిస్తామని రేవంత్ స్పష్టం చేశారు.

## ఇది దుశ్శాసన సభ.. మహిళా నేతల జుట్టు పట్టుకుని ఈడ్చేస్తారా?: కేటీఆర్

**శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళితే ఉక్కుపాదం మోపారన్న కేటీఆర్**

**తాము ఎలాంటి అన్‌పార్లమెంటరీ భాష మాట్లాడలేదని వెల్లడి**

**ఈ దాడి వెనుక రేవంత్ రెడ్డి కుట్ర ఉందని ఆరోపణ**

ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు అసెంబ్లీకి వెళ్లిన ప్రతిపక్ష సభ్యులపై పోలీసులు అత్యంత కిరాతకంగా వ్యవహరించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి 1000 రోజులుగా పాలన సాగిస్తోందని, దీనిపై శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్తే తమపై ఉక్కుపాదం మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో నిరసన తెలిపినట్లే తాము కూడా నిరసన తెలిపేందుకు యత్నించామని, తాము ఎలాంటి అన్‌పార్లమెంటరీ, నికృష్టమైన భాష మాట్లాడలేదని స్పష్టం చేశారు. గతంలో వైఎస్సార్, కిరణ్‌కుమార్ రెడ్డి కేబినెట్లలో మంత్రులుగా, మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా పనిచేసిన అత్యంత అనుభవజ్ఞురాళ్లు, సౌమ్యులైన సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిల పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరు దారుణం అంటూ కేటీఆర్ తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. "ఒకవైపు రాహుల్ గాంధీ ఢిల్లీలో 'స్మాష్ ది పాట్రియార్కీ' అంటూ మహిళా సాధికారతపై గొప్పలు చెప్తారు. కానీ ఇక్కడ రాహుల్ గాంధీ రాజకీయాల్లోకి రాకముందే మంత్రులుగా పనిచేసిన సీనియర్ మహిళా నేతల జుట్టు పట్టుకుని, గొంతు పిసికే ప్రయత్నం చేశారు" అని నిలదీశారు. పోలీసులు సునీతా లక్ష్మారెడ్డి చీర పట్టుకుని లాగుతుంటే... కోవ లక్ష్మి అడ్డుకోకపోయి ఉంటే తీవ్ర ప్రమాదం జరిగి ఉండేదని, ఈ ఘటనతో సునీతమ్మ కంటనీరు పెట్టుకోవడం చూస్తే ఇది శాసనసభలా కాకుండా దుశ్శాసన సభలా మారిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సీనియర్ నాయకురాళ్ల పట్ల జరిగిన ఈ దాడి, అనాగరిక ప్రవర్తన వెనుక స్పష్టంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర ఉందే తప్ప మరొకటి కాదని కేటీఆర్ ఆరోపించారు.



# శాసనసభ కాదు.. దుశ్శాసనసభ. రేవంత్ సర్కారుపై కేటీఆర్ ధ్వజం!

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీలో కాంగ్రెస్ ఎంత రెచ్చగొట్టినా ప్రజాస్వామ్యబద్ధంగానే వ్యవహరించాలని తమ అధినేత కేసీఆర్ సూచించారని కేటీఆర్ తెలిపారు. నాడు పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ టీ–షర్టులు ధరించి నిరసన తెలిపిన తరహాలోనే తాము కూడా అసెంబ్లీకి వెళ్లామని స్పష్టం చేశారు. అజాతశత్రువులుగా పేరున్న మాజీ మంత్రులు, మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలపై పోలీసులు ప్రవర్తించిన తీరును సమాజం నిశితంగా గమనించిందని అన్నారు. అసలు ఏ రూల్ ప్రకారం తమను అడ్డుకున్నారో చెప్పడానికి అధికారుల వద్ద సమాధానం లేదన్నారు. టీ–షర్టులపై ఎలాంటి అభ్యంతరకర పదాలు లేవని, అలా ఉన్నాయని అనడానికి డీసీపీ శిల్పవల్లి ఎవరని నిలదీశారు. రేవంత్ రెడ్డిని నిలదీస్తామనే భయంతోనే తమను అడ్డుకున్నారని, ఆ తర్వాత ఈ అంశాన్ని డైవర్ట్ చేయడానికి కొత్త నాటకాలకు తెరలేపారని ఆరోపించారు. సభలో జరిగిన గలాటాకు ఆద్యుడు ముఖ్యమంత్రేనని కేటీఆర్ విమర్శించారు. 'వలువలు విప్పుతా' అని మాట్లాడిన ముఖ్యమంత్రి ఈరోజు విలువల గురించి మాట్లాడటం, అసెంబ్లీలో బూతులు మాట్లాడే రేవంత్ రెడ్డి నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో డీ.కే. అరుణకు తాను, జగదీష్ రెడ్డి క్షమాపణలు చెప్పిన విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. ఇప్పుడు సభలో జరిగిన ఘటనకు రేవంత్ రెడ్డి స్పందించి క్షమాపణ చెప్పే వరకు వదిలిపెట్టేది లేదని, సభలో నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. సర్వభ్రష్ట ప్రభుత్వంగా పేరు తెచ్చుకున్న రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు..

# బూతుల వీరుడితో చర్చకు రావాలా?

మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 07

రాష్ట్రానికి ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి బూతులు మాట్లాడుతున్నారని.. అలాంటి బూతుల వీరుడితో అసెంబ్లీలో చర్చకు రావాలా అని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. అసభ్యకరంగా మాట్లాడే వారితో చర్చించేందుకు అసెంబ్లీకి రావాలా, వద్దా? అని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అడిగారు. పాలన చేతగాకనే సీఎం రేవంత్‌రెడ్డి బూతుపురాణం సాగిస్తున్నారని విమర్శించారు. సోమవారం నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉన్న నేపథ్యంలో.. ఆదివారం సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ సమావేశాలకు తప్పకుండా హాజరుకావాలని.. శాసనసభ, శాసన మండలిలో జరిగే ప్రతి చర్చలో పాల్గొనాలని కేసీఆర్ సూచించారు. సమావేశాల్లో అధికార పార్టీ నేతలు తన గురించి మాట్లాడే ప్రయత్నం చేస్తే పట్టించుకోవద్దని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు సూచించారు. శాసనసభ, మండలిలో ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని, ప్రజల ఎజెండానే బీఆర్ఎస్ ఎజెండాగా ఉండాలని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ విధానాలను ఎండగట్టాలని.. స్పీకర్ పక్షపాత ధోరణి, అప్రజాస్వామిక విధానాలపై నిలదీయాలని నిర్దేశించారు. కాంగ్రెస్ వెయ్యిరోజుల పాలన అట్టర్ ఫ్లాప్ అని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం మళ్లీ రాదని కాంగ్రెస్ నేతలకు అర్థమైందని, అందుకే అడ్డగోలుగా దోపిడీకి తెగబడ్డారని ఆరోపించారు.

తెలంగాణలో ఇప్పుడు థర్డ్ క్లాస్ పాలన!

కాంగ్రెస్ నాయకులు రాజకీయం కోసం దిగజారి మాట్లాడుతున్నారని కేసీఆర్ మండిపడ్డారు. పదేపదే తన చావును కోరుకుంటూ ప్రసంగాలు చేస్తున్నారని.. మరోవైపు తాను అసెంబ్లీకి రావాలంటూ ధర్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణలో థర్డ్ క్లాస్ పాలన కొనసాగుతోందని, ఎక్కడా ప్రగతి కనిపించడం లేదని విమర్శించారు. ఇప్పుడు జరుగుతున్నది తెలంగాణ రైజింగ్ కాదని, తెలంగాణ ఫాలింగ్ ప్రత్యక్షంగా కనబడుతోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ సర్కారు 22ఏ పేరుతో కుంభకోణానికి తెరలేపిందని కేసీఆర్ ఆరోపించారు. కృష్ణా, గోదావరి జలాల అంశంపై ఉధృత పోరాటం చేయాలని పార్టీ నేతలకు సూచించారు. బీఆర్ఎ?సపై అక్కసుతో కాళేశ్వరం ప్రాజెక్టును పక్కనపెట్టారని.. ఎల్‌నినో ముసురుకున్న తరుణంలో నీటిని ఎత్తిపోసి నిల్వ చేయాల్సిన ప్రభుత్వం, అసలేమీ పట్టనట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఈ నిర్లక్ష్య వైఖరిపై ప్రజల్లోకి వెళదామన్నారు. త్వరలోనే లక్ష మందితో కలిసి కాళేశ్వరం, పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుల వద్దకు వెళదామని.. కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను, నీటి పారుదల రంగానికి జరుగుతున్న నష్టాన్ని ప్రజలకు వివరిద్దామని పార్టీ నేతలతో కేసీఆర్ పేర్కొన్నారు. ఇక వచ్చే ఎన్నికల నాటికి అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన కచ్చితంగా జరుగుతుందని.. అందుకు అనుగుణంగా పార్టీ నేతలు సిద్ధం కావాల్సి ఉంటుందని సూచించారు. కాగా ఈ భేటీ సందర్భంగా అసెంబ్లీలో లేవనెత్తాల్సిన సుమారు 20 అంశాలపై కేసీఆర్ దిశానిర్దేశం చేసినట్టు సమాచారం. కాగా, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొన్న పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి.. ఎర్రవల్లి భేటీలో పాల్గొనడం గమనార్హం..

# అసెంబ్లీలో ఊహించని పరిణామం.. కంటతడి పెట్టిన స్పీకర్ ప్రసాద్ కుమార్

తెలంగాణ అసెంబ్లీలో సోమవారం అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. సభా కార్యకలాపాలు కొనసాగుతున్న సమయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీవ్ర భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు స్పీకర్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసినట్టు ఆరోపణలు రాగా, దీనిపై సభలో చర్చ జరుగుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఉదయం అసెంబ్లీ వెలుపల తాతా మధు చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఈ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు సభలో తీవ్రంగా స్పందించారు. స్పీకర్‌ను ఉద్దేశించి అభ్యంతరకరమైన భాషను ఉపయోగించడం చట్టసభల గౌరవాన్ని దెబ్బతీయడమేనని సీఎం అన్నారు. తాతా మధు శాసనమండలి సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సభాపతికి జరిగిన అవమానం సభ్య సమాజానికి జరిగిన అవమానమని రేవంత్ రెడ్డి అన్నారు. ఇలాంటి భాషను చట్టసభల్లో సహించకూడదని స్పష్టం చేశారు. బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కూడా తాతా మధు వ్యాఖ్యలను ఖండించారు. స్పీకర్‌పై అనుచిత భాష ఉపయోగించిన సభ్యుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశంపై చర్చ జరుగుతున్న సమయంలో ప్రసాద్ కుమార్ భావోద్వేగానికి గురయ్యారు. ఛైర్‌లో ఉండగానే కన్నీళ్లు పెట్టుకున్నారు. దీంతో సభలో ఒక్కసారిగా ఉద్విగ్న వాతావరణం నెలకొంది. మంత్రి సీతక్క కూడా ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. స్పీకర్ తల్లిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు బాధాకరం అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేస్తూ భావోద్వేగానికి గురయ్యారు. అణగారిన వర్గాల నుంచి వచ్చిన వ్యక్తులు అత్యున్నత పదవుల్లో ఉండటాన్ని కొందరు ఓర్వలేకపోతున్నారని బీఆర్ఎస్‌పై విమర్శలు చేశారు. తాతా మధును వెంటనే సస్పెండ్ చేయాలని, ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ క్షమాపణ చెప్పాలని కోరారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి..









**సంగెం మన దునియా సెప్టెంబర్ 07**

అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనాలు అందించాలని కోరుతూ సంగెం మండల ఎంపీడీఓ, ఎమ్మార్వోలకు మెమోరండం అందించిన బీఆర్ఎస్ నాయకులుబీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు మేరకు, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారి ఆదేశాలతో జిల్లా నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, అర్హులైన ప్రతి కుటుంబానికి రావాల్సిన ప్రయోజనాలను అందించాలని సంగెం మండల ఎంపీడీఓ, ఎమ్మార్వోలకు మెమోరండం అందజేసిన మండల బీఆర్ఎస్ నాయకులు... ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారెంటీలను ప్రకటించి ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే హామీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఇప్పటికీ హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చి, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా అందాల్సిన ప్రయోజనాలను అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంగెం మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకను నొక్కేస్తారా?

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై ప్రభుత్వ వైఖరిని ఖండించిన జాన్సన్ నాయక్**

**ఉట్నూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన.. ఐటీడీఏ కార్యాలయం వరకు ర్యాలీ**

**మన దునియా,ఉట్నూర్;సెప్టెంబర్ 7:**



ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ప్రశ్నించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకోవడం, అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పార్టీ శ్రేణులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను సభలో ప్రస్తావించి, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్ష ప్రజాప్రతినిధుల బాధ్యత అన్నారు. అలాంటి ప్రజాప్రతినిధులను అసెంబ్లీకి వెళ్లకుండా అడ్డుకోవడం, సభలోకి అనుమతించకపోవడం సరికాదన్నారు. "ప్రతిపక్షం లేకుండానే అసెంబ్లీ నడుపుతారా? ప్రశ్నించే గొంతులను నొక్కేయడమేనా మీ ప్రజా పాలన? ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన?" అంటూ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తదితర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న ప్రతిపక్ష నేతలపై దురుసుగా వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. మహిళా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపైనా జాన్సన్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



"మహిళా ఎమ్మెల్యేల చీరలు లాగుతారా? దురుసుగా ప్రవర్తిస్తారా?" అని ప్రశ్నించారు. సునీతమ్మ చీర లాగిన, సబితమ్మ గొంతు నొక్కిన ఘటనలపై విచారణ జరిపి బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

420 హామీల అమలుకు డిమాండ్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేయలేదని జాన్సన్ నాయక్ ఆరోపించారు. ఈ అంశంపై అంబేద్కర్ చౌరస్తా నుంచి ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయం వరకు బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఎన్నికల హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటుందని, ప్రభుత్వంపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని జాన్సన్ నాయక్ స్పష్టం చేశారు.

# సామాన్యులకు కన్నీళ్లు పెట్టిస్తున్న ఉల్లి

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 07**



ఉల్లి ధరలు రోజురోజుకు పై పైకి పోతున్నాయి,నెల క్రితం రూ"30 పలికిన కిలో ఉల్లి ఇప్పుడు రూ"70 కి చేరింది, డిమాండ్ కు తగిన సరఫరా లేకపోవడం తో ధరలు పెరుగుతు న్నాయని వ్యాపారు లు చెబుతున్నారు. హైదరాబాద్ మలక్ పేట హోల్ సేల్ మార్కెట్లో కింటా ఉల్లి ధర గరిష్టంగా 45 వేల నుంచి 52, వేలు పలుకుతుంది, గత నెలతో పోలిస్తే ఇది సుమారు ఎక్కువే... ఉల్లిపాయల కోసం తెలంగాణ ఇప్పటికీ ఇతర రాష్ట్రాలపై ఆధారపడుతోంది. మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఎక్కువగా తెలంగాణ మార్కెట్ కు ఉల్లి వస్తోంది. ఆయా ప్రాంతాల్లో ఏ మాత్రం తేడా వచ్చినా, రాష్ట్రంలో ఉల్లి ధరలకు రెక్కలు వస్తాయి. ఇది దృష్టిలో పెట్టుకుని ఉల్లి పంట సాగుపై దృష్టిపెడతామని ప్రభుత్వం, ఉద్యాన వన శాఖ చెబుతున్న ప్పటికీ ఆచరణలోకి రావట్లేదు.గతంలో రబీ సీజన్ లో రంగారెడ్డి, వికారాబాద్, మెదక్, సంగారెడ్డి, మహబూబ్?నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల, నారాయణ పేట జిల్లాల్లో మొత్తం ఉల్లి సాగు విస్తీర్ణం సుమారు 21,869 ఎకరాల వరకు ఉంటుందని ఉద్యాన శాఖ అంచనా. బాగల్‌కోట్, కర్నూ లు, ఎమ్మిగనూరు, గద్వాల, మహబూబ్ నగర్, జహీరాబాద్ తదితర ప్రాంతాల నుంచి కొత్త పంట వస్తే తప్ప అప్పటి వరకు ధరలు పెరుగు తూనే ఉంటాయని వర్తకులు వెల్లడించారు.

సామాన్య ప్రజలపై ఉల్లి భారం

ఒకవైపు చక్కెర ధరలు పెరుగుతుం డగా, మరోవైపు సామాన్యులపై ఉల్లి భారం పడింది. శుభకార్యాలు, పండు గలు రాబోతోన్న వేళ ఉల్లి ధరలు పెరగడం పై కేంద్రం కూడా చర్యలు తీసుకుంటోం ది. మరో నెలన్నర పాటు ఈ ధరలు ఇలాగే కొనసాగే అవకాశం ఉన్నట్లు మార్కెటింగ్ శాఖ విశ్లేషిస్తోంది. గత ఏడాది ఆగస్టు మాసంలో 2,54,120 క్వింటాళ్ల ఉల్లిపాయ హైదరాబాద్ మలక్‌పేట టోకు మార్కెట్?కు వచ్చింది. ఈ ఏడాది ఆగస్టులో 1,99,686 క్వింటాళ్లు మాత్రమే వచ్చిందని మార్కెటింగ్ అధికారులు తెలిపారు. కర్ణాటక, కర్నూల్?, మహారాష్ట్రలో పంట దిగుబడి తగ్గడం, సీజన్? లేకపోవడం వల్ల ధరలు పెరిగాయి.

## అసెంబ్లీని కూడా ఫాంహౌస్‌లోనే పెట్టమంటారా?'..కేసీఆర్‌పై మంత్రి పొంగులేటి ఘాటు ట్వీట్!

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 07**



ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో బీఆర్ఎస్ శాసనసభాపక్ష (బీఆర్ఎస్ఎల్పీ) సమావేశం నిర్వహించడంపై తెలంగాణ సమాచార, పౌర సంబంధాలు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీరుపై సోషల్ మీడియా వేదికగా విరుచుకుపడిన ఆయన, రానున్న రోజుల్లో అసెంబ్లీ సమావేశాలను కూడా ఫాంహౌస్‌లోనే నిర్వహించమంటారా అంటూ ఘాటుగా నిలదీశారు. ఫాంహౌస్‌లో శాసనసభాపక్ష సమావేశం ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్య పద్ధతి కాదని, గులాబీ నేతల వ్యవహారశైలి రాచరికపు రోజులు, దొర పోకడలను గుర్తుచేస్తోందని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న కేసీఆర్ బాధ్యతలను విస్మరించి ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాస్తున్నారని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. ప్రతిపక్ష నాయకుడి హోదాలో గత వెయ్యి రోజుల్లో రూ. కోటికి పైగా ప్రజాధనాన్ని జీతంగా తీసుకున్నారని, ఆయన వ్యక్తిగత భద్రత, ఇతర అధికారిక సౌకర్యాల కోసం ప్రభుత్వం రూ. 21 కోట్లకు పైగా ఖర్చు చేసిందని లెక్కలతో సహా గుర్తుచేశారు. ప్రజల సొమ్ముతో అన్ని సౌకర్యాలు అనుభవిస్తూ కూడా శాసనసభకు రాకుండా నిరంతరం ఫాంహౌస్‌కే పరిమితం కావడం నియంత పోకడలకు నిదర్శనమని విమర్శించారు.కేసీఆర్ ఇదే నియంతృత్వ ధోరణిని కొనసాగిస్తే, రానున్న రోజుల్లో అసెంబ్లీ సమావేశాలను సైతం అసెంబ్లీ భవనంలో కాకుండా తన ఎర్రవెల్లి ఫాంహౌస్‌లోనే నిర్వహించాలని డిమాండ్ చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదంటూ చురకలంటించారు. ఫాంహౌస్ మీటింగ్‌పై మంత్రి పొంగులేటి చేసిన ఈ ఘాటు ట్వీట్ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతోంది.

## అక్క చీర లాగితే తమ్ముడు ఊరుకుంటాడా: హరీశ్ రావు

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 07**




తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి చీరను పోలీసులు లాగారంటూ బీఆర్ఎస్ ఆరోపణలు గుప్పిస్తోంది. ఈ అంశంపై మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఇది బ్లాక్ డే అని అన్నారు. చీర లాగి సునీతా లక్ష్మారెడ్డిని అవమానించారని మండిపడ్డారు. 'మా చెల్లెమ్మ చీర లాగితే ఆవేశం రాదా.. అక్క చీర లాగితే తమ్ముడు చూస్తూ ఊరుకుంటాడా' అని ప్రశ్నించారు. అంతే కాకుండా, పోలీసులు సబితా ఇంద్రారెడ్డి గొంతు నులిమారని... జగదీష్‌రెడ్డిని కిందపడేసి తొక్కారని చెప్పారు. తమ టీషర్టులపై అభ్యంతరకర నినాదాలు లేవని వెల్లడించారు. నిరసన టీషర్టులతో రాహుల్, ప్రియాంక పార్లమెంట్‌కు వెళ్లలేదా అని ప్రశ్నించారు. వారికో న్యాయం.. మాకో న్యాయమా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షం లేకుండానే చర్చ జరపాలని చూస్తున్నారంటూ హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు..

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## అసెంబ్లీ గేటు వద్ద ఉద్రిక్తత!

**మన దునియా,హైదరాబాద్:సెప్టెంబర్ 07**



తెలంగాణ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మె ల్సీలు వినూత్నంగా నిరసన చేపట్టారు. బీఆర్ఎస్ నేతలు గన్‌పార్క్ నుంచి నల్ల రంగు టీషర్టులు ధరించి అసెంబ్లీకి వచ్చారు. అమర వీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన అనంతరం బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీకి చేరుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలును డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ముఖ్యంగా ఎన్నికల సమయం లో ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ నేతలను నల్ల టీషర్టులతో అసెంబ్లీ ప్రాంగణంలోకి అనుమతించేందుకు పోలీసులు నిరాకరించారు. ఈ క్రమంలో అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, పోలీసు ల మధ్య తీవ్ర వాగ్వా దం చోటుచేసుకుంది. నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీలోకి వెళ్లేందుకు బీఆర్ఎస్ నేతలు పట్టుబట్టగా.. భద్రతా కారణాల దృష్ట్యా అనుమతిం చలేమని పోలీసులు స్పష్టం చేశారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కొంతసేపు ఇరువర్గా ల మధ్య తోపులాట కూడా చోటుచేసు కుంది. ఈ క్రమంలో కొందరు బీఆర్ఎస్ నేతలు కిందపడిపో యారు. అసెంబ్లీ గేటు వద్ద చోటుచేసుకున్న ఈ గందరగోళ సమ యంలో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కంటతడి పెట్టుకున్నారు.అసెంబ్లీ గేటు దగ్గర మాజీ మంత్రి హరీశ్‌రావు తన చొక్కా విప్పి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై తమ నిరసనను మరింత తీవ్రంగా వ్యక్తం చేశారు. ఈ పరిణామాల అనంతరం అసెంబ్లీ ప్రాంగణం సమీపంలో హరీశ్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలను కూడా అరెస్ట్ చేసు పోలీస్ స్టేషన్ కు తరలిస్తున్నారు. అసెంబ్లీ సమావేశాల తొలిరోజే అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో అసెంబ్లీ సమావేశాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య మరింత వాడీవేడి చర్చ జరిగే అవకాశం కనిపిస్తోంది.

## రాంచందర్‌రావు అరెస్ట్.. తోపులాట.. ఉద్రిక్తత

**మన దునియా,హైదరాబాద్, సెప్టెంబర్ 7:**




తెలంగాణ అసెంబ్లీ ముట్టడికి యత్నించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో అక్కడ తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈరోజు (సోమవారం) ఉదయం నుంచి దశలవారీగా అసెంబ్లీ ముట్టడికి వస్తున్న బీజేపీ శ్రేణులను పోలీసులు ఎప్పటికప్పుడు అరెస్ట్ చేస్తున్నారు. వరుసగా అసెంబ్లీ ముట్టడికి కమలం పార్టీ నేతలు రావడంతో అక్కడ గందరగోళ పరిస్థితి నెలకొంది. మరోసారి అసెంబ్లీ ముట్టడికి బీజేపీ యత్నించడంతో.. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు సహా పలువురు కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాంచందర్‌రావు అరెస్ట్ సందర్భంలో తోపులాట చోటు చేసుకుంది. దీంతో గన్‌పార్క్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. బీజేపీ తెలంగాణ చీఫ్‌ను పోలీసులు తీసుకెళ్లకుండా రోడ్డుపై పడుకుని మరీ బీజేవైఎం నేతలు నిరసనకు దిగారు. రాంచందర్ రావును తీసుకెళ్తున్న పోలీస్ వాహనంపైకి బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుండే ఎక్కడంతో.. వెంటనే పోలీసులు అతడిని లాగి పడేశారు. ఆ వెంటనే పలువురు కార్యకర్తలు కారుకు అడ్డంగా పడుకున్నారు. పోలీసులు వారిని చెదరగొట్టి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని అక్కడి నుంచి తీసుకెళ్లేందుకు యత్నించారు. దీంతో అసెంబ్లీ వద్ద బీజేపీ నేతలు, పోలీసుల మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో ఇద్దరు కార్యకర్తలకు చేతులు విరగగా, పలువురు కార్యకర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు యత్నిస్తున్నారు. వరుసగా బీజేపీ నేతల ముట్టడితో అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో హైటెన్షన్ నెలకొంది..

## అక్రమ ఇసుక దందాపై పోలీసుల కొరడా

**రెండు ట్రాక్టర్లు, రెండు మినీ ఆటోలు పట్టివేత.. ఎమ్మార్వో కార్యాలయానికి తరలింపు**

**బోధన్ సెప్టెంబర్ 7 (మన దునియా ):నిజామాబాద్ జిల్లా :**





బోధన్ పట్టణంలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు చర్యలు చేపట్టారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు తనిఖీలు నిర్వహించి రెండు ట్రాక్టర్లు, రెండు మినీ ఆటోలను పట్టుకున్నారు.పట్టుబడిన వాహనాలను తదుపరి చర్యల నిమిత్తం ఎమ్మార్వో కార్యాలయానికి తరలించారు. అక్రమంగా ఇసుక తరలింపునకు పాల్పడుతున్న వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసు కు నేం దుకు అధికారులు ప్రక్రియ చేపట్టారు.బోధన్ పరిసర ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణా జరుగుతోందన్న ఆరోపణల నేపథ్యంలో పోలీసుల తాజా చర్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు అధికారులు మరింత కఠినంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు.ఫొటో క్యాప్షన్: బోధన్‌లో అక్రమంగా ఇసుక తరలిస్తూ పట్టుబడిన ట్రాక్టర్లు, మినీ ఆటోలు.

# సగంలో ఆగిన బీటీ రోడ్డు.. ప్రమాదాలకు నిలయంగా మారింది!

**కామనపల్లి తండా--టీఓ పల్లె రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి**
**అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం.. ఎంపీడీవోకు వినతిపత్రం**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా,జన్నారం :సెప్టెంబర్ 7:**




జన్నారం మండల పరిధిలోని కామనపల్లి తండా నుంచి టీఓ పల్లె వరకు మంజూరైన బీటీ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. రోడ్డు పనులు సగంలోనే నిలిచిపోవడంతో గ్రామస్తులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. కామనపల్లి తండా నుంచి టీఓ పల్లె వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ, సంబంధిత కాంట్రాక్టర్ కేవలం కంకర, మట్టి మెటీరియల్ వేసి పనులను మధ్యలోనే నిలిపివేశారని తెలిపారు. దీంతో రోడ్డుపై కంకర చెల్లాచెదురుగా పడి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు కంకరపై స్కిడ్ అవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, పలువురు గాయాలపాలై ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు కురిసినప్పుడు రహదారి పరిస్థితి మరింత అధ్వానంగా మారుతోందని తెలిపారు.రోడ్డు పనులు పూర్తి చేయాలని సంబంధిత ఏఈ, ఈఈ అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల భద్రతకు సంబంధించిన సమస్యపై అధికారులు వెంటనే స్పందించాలని కోరారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కామనపల్లి తండా--టీఓ పల్లె బీటీ రోడ్డు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, రోడ్డుపై ఉన్న కంకర, మట్టి మెటీరియల్‌ను సక్రమంగా చదును చేసి ప్రమాదాలను నివారించాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ రహదారి సమస్యను తక్షణమే పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు.

# న్యాయవృత్తి హక్కుల సాధనకై న్యాయవాద పరిషత్ కృషి










**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

నిజామాబాద్ జిల్లా న్యాయవాది పరిషత్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జిల్లా కోర్టు భవనంలోని బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారు కృష్ణానంద్ మాట్లాడుతూ న్యాయవాదుల వృత్తిపరమైన రక్షణకే న్యాయవాది పరిషత్ కృషి చేస్తుందని, చట్ట పరమైన సంస్కరణలకు ఆలోచన సంక్షేమకై దేశవ్యాప్తంగా పనిచేస్తున్న ఏకైక సంస్థ న్యాయవాద పరిస్థితి పేర్కొన్నారు, న్యాయవాదుల అభ్యున్నతి కై న్యాయవాదులందరు పరిషత్తో కలిసి రావాలని కోరారు , ఈ సందర్భంగా న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో న్యాయవాద సమాజంలో అఖిల భారతీయ అదివక్త పరిషత్ గా ప్రారంభమై రాష్ట్రంలో తెలంగాణ న్యాయవాద పరిషత్ ఆవిర్భవించి భారతీయ సంస్కృతి నైతిక విలువ వృత్తి గౌరవం సమాజ శ్రేయస్సు జాతీయ వాద దృక్పధం తో న్యాయవాద పరిషత్ న్యాయ రంగంలో పనిచేస్తుందని న్యాయవాదుల సంక్షేమం కోసం సమాజాభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా తమతో కలిసి పని చేయాలని ఆయన కోరారు కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్ సుభాష్ రెడ్డి న్యాయవాదులు ఎర్రం విఘ్నేష్ వసంత్ రావు మానిక్ రాజ్, ఆశ నారాయణ, బంటు వసంత్,సంతోష్ నాగ్,ఉదయ్ రోహన్ ,కార్తీక్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతే లక్ష్యంగా భూలక్ష్మి క్యాంప్‌లో పనులు

**ఉపాధి హామీ పథకంతో గ్రామాభివృద్ధికి చర్యలు**

**నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం గ్రామీణ సెప్టెంబర్ 7 (మన దునియా):**

భూలక్ష్మి క్యాంప్ గ్రామంలో పరిశుభ్రత, గ్రామాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక పారిశుధ్య పనులు ప్రారంభించారు. సర్పంచ్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని మురికి డ్రైనేజీలు, పంట కాలువలు, మొరం రోడ్లను శుభ్రపరిచే పనులకు శ్రీకారం చుట్టారు.ఉపాధి హామీ పథకం కింద కూలీలకు పనులు కల్పిస్తూ గ్రామంలోని పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని ఫీల్డ్ అసిస్టెంట్‌ను సర్పంచ్ ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీలు, కాలువలను శుభ్రంగా ఉంచాలని సూచించారు.గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రసాద్ రెడ్డి, వార్డు సభ్యులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు పాల్గొన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి ఆదేశం





**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

కామారెడ్డి కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన 58 ఫిర్యాదులు, వినతులను నిబంధనల మేరకు క్షుణ్ణంగా పరిశీలించి, సత్వరమే జిల్లా అధికారులను అదనపు కలెక్టర్ విక్టర్ ఆదేశించారు. ప్రజల సమస్యలపై అధికారులు బాధ్యతాయుతంగా స్పందించాలని సూచించారు.ప్రజావాణిలో ప్రజలు సమర్పించే ఫిర్యాదులు, వినతులను నిబంధనల మేరకు క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే జిల్లా అధికారులను అదనపు కలెక్టర్ విక్టర్ ఆదేశించారు. కామారెడ్డి కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్ ప్రజల నుంచి మొత్తం 58 ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ, ప్రతి దరఖాస్తుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పరిష్కరించగల సమస్యలను ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరించడంతో పాటు, ఇతర శాఖల సమన్వయం అవసరమైన అంశాలపై సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని నిర్ణీత సమయంలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజావాణిని ఆశ్రయిస్తున్నందున, వారి వినతులపై అధికారులు బాధ్యతాయుతంగా స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు కలెక్టర్ విక్టర్ స్పష్టం చేశారు. అలాగే ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, సీఈఓ చందర్, ట్రైనింగ్ కలెక్టర్ రవితేజ, డీఆర్వో పాండు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నెల 1,000 ప్యాకెట్ల రక్తం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు థలసేమియా వెల్ఫేర్ సొసైటీ వినతి**

**మన దునియా,మంచిర్యాల;సెప్టెంబర్ 7:**

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలో రక్త నిల్వల కొరతను నివారించి, ప్రతి నెల అవసరమైన రక్తం అందుబాటులో ఉండేలా సమగ్ర రక్తదాన ప్రణాళిక రూపొందించాలని కోరుతూ థలసేమియా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ చంద్రయ్య గారికి వినతిపత్రం అందజేశారు.మంచిర్యాల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకులో రక్త నిల్వల కొరత తీవ్రంగా ఉందని, దీనివల్ల నిరంతరం రక్త మార్పిడి అవసరమయ్యే థలసేమియా, సికిల్ సెల్ చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రతినిధులు తెలిపారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ ద్వారా మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (GGH)లో చికిత్స పొందుతున్న అవసరమైన రోగులకు ఉచితంగా రక్తాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. గర్భిణీలు, కిడ్నీ డయాలసిస్ రోగులు, రక్తహీనతతో బాధపడుతున్న వారు, అత్యవసర శస్త్రచికిత్సలు అవసరమైన రోగులు, రోడ్డు ప్రమాద బాధితులు తదితరులకు రక్తం అత్యవసరంగా అవసరమవుతుందని వివరించారు.ఈ నేపథ్యంలో జిల్లాలో ప్రతి నెల కనీసం 1,000 మంది రక్తదానం చేసే విధంగా "వన్ ఇయర్ బ్లడ్ డొనేషన్ క్యాలెండర్" రూపొందించాలని కోరారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలు, రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ, సింగరేణి, విద్యాశాఖ, ఆబ్కారీ శాఖ, అటవీ శాఖ, మెడికల్ కాలేజీ, కళాశాల విద్యార్థులు, విద్యాసంస్థల యాజమాన్యాలు తదితర శాఖలు, సంస్థలతో సమన్వయం చేసి నెలవారీ రక్తదాన శిబిరాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.అన్ని శాఖల అధికారులతో



సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి, ముందుగానే నెలవారీ రక్తదాన శిబిరాల తేదీలను నిర్ణయిస్తే రక్త నిల్వల కొరతను నివారించవచ్చని సొసైటీ ప్రతినిధులు సూచించారు.వినతిపత్రంపై జాయింట్ కలెక్టర్ చంద్రయ్య గారు సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత శాఖల అధికారులకు లేఖలు రాసి రక్తదాన శిబిరాల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని, వన్ ఇయర్ బ్లడ్ డొనేషన్ క్యాలెండర్ రూపొందించేందుకు కృషి చేస్తామని, అవసరమైన ప్రతి రోగికి రక్తం అందుబాటులో ఉండేలా సమన్వయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో థలసేమియా వెల్ఫేర్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు చుంచు శంకర్ వర్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ బొజ్జా వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణేష్? మండపాల వివరాలు పోలీస్ పోర్టల్‌లో నమోదు తప్పనిసరి..: డీజీపీ సీవీ ఆనంద్?

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

నిజామాబాద్ జిల్లా గణేష్ మండపాల వివరాలు పోలీస్ పోర్టల్‌లో నమోదు తప్పనిసరి..: డీజీపీ సీవీ ఆనంద్ గణేష్ మండపాల వివరాలు పోలీస్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా గణేష్ మండపాల వివరాలు పోలీస్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్రంలోని జిల్లాల సీపీలు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు.

**గణేష్ మండపాల వివరాలు సేకరించాలి..**

వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే మండపాల నిర్వాహకులు తమ మండపాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని పోలీస్ పోర్టల్‌లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని డీజీపీ సూచించారు. మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, నిర్వాహకుల పేర్లు, వారి సంప్రదింపు నంబర్లు, విగ్రహానికి సంబంధించిన వివరాలు తదితర పూర్తి సమాచారాన్ని పోలీస్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. దీనివల్ల ప్రతి మండపానికి సంబంధించిన సమాచారం పోలీస్ శాఖ వద్ద అందుబాటులో ఉండాలన్నారు అవసరమైన సమయంలో సమన్వయం చేసుకోవడానికి , భద్రతా చర్యలు చేపట్టడానికి వీలవుతుందని పేర్కొన్నారు.

**నిబంధనలు పాటించాలి..**

మండపాల నిర్వాహకులు పోలీస్ శాఖ సూచించే నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. అనుమతులు లేకుండా మండపాలు ఏర్పాటు చేయకుండా సంబంధిత అధికారుల నుంచి అవసరమైన అనుమతులు తీసుకోవాలని సూచించారు. వినాయక మండపాల వద్ద విద్యుత్ వైర్లు, తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లు, జనరేటర్లు తదితర వాటి విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అగ్ని ప్రమాదాలకు అవకాశం లేకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. మండపాల వద్ద భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తగిన ఏర్పాట్లు చేయాలని , మహిళలు , పిల్లలు , వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీ సాయిచైతన్య, సీసీఆర్‌బీ ఏసీపీ గురునాయుడు, ఏఆర్ ఏసీపీ శ్రీరాములు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, మల్లేశం, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ అడ్మిన్ ధరణి కుమార్, సీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.




# బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ తాత మధు వ్యాఖ్యల పై ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఫైర్

- స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నాం
- సభ్యత్వం రద్దు చేసి క్షమాపణ చెప్పాలని డిమాండ్

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

నిజామాబాద్ జిల్లా



స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ తాత మధుసూదన్(తాత మధు) గౌరవ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా పరిగణిస్తున్నామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే .భూపతి రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా నీచమైన రాజకీయంగా తాత మధు వ్యాఖ్యలను అభివర్ణించారు. గౌరవప్రదమైన ఓ దళిత స్పీకర్ ను అవమానించే విధంగా సభ వెలుపల వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఈ చర్య పై బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ క్షమాపణ చెప్పాలని, అదేవిధంగా తాత మధు సభ్యత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని పునరుద్ఘాటించారు. అటు బి ఆర్ ఎస్ నాయకులు సభ వెలుపల చేస్తున్న చేష్టలను తప్పుబట్టారు. తమ కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్య హక్కుగా ప్రతి సభ్యుడికి మాట్లాడే అవకాశం కల్పించడం జరుగుతుందని గుర్తు చేస్తూ... ఇప్పటి వరకు ప్రతిపక్ష నాయకుడిగా కెసిఆర్ సభకు రాకపోవడం సిగ్గుచేటన్నారు.



# దశ దశ దిశ కర్మలకు ఆర్థిక సాయం అందించిన గొల్లగూడెం స్కూల్ హెడ్ మాస్టర్ ఇర్ప కేశవరావు



**మన దునియా, వాజేడు, ఆగస్టు 7**

ములుగు జిల్లా వాజేడు మండలం లోని గంగారం గ్రామానికి చెందిన ఇర్ప మహేందర్ ,ం/శీ కిష్టయ్య లేటు ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై మరణించడం జరిగింది అతని కుటుంబం కడు నిరుపేద వారు కావడంతో చిన్న వయసులోనే తల్లి తండ్రులు లేకపోవడం బాల్య జీవితమంతా అతని అక్క చూసుకుంటూ ఉండేది ఈ మధ్యకాలంలో అనారోగ్యంతో తమ్ముడు చనిపోవడంతో ఆమె కూడా రెక్కాడితే గాని డొక్కాడని పేద కుటుంబం కావున దాతగా ఆ గ్రామ నివాసి ఇర్పకేశవరావు 5000 రూపాయల వరకు బియ్యం నూనె పప్పులు సాయం అందించారు 07/08/2026న దిశ దశ కర్మలు చేయడంతో అతని అక్క వినోద్ కి మొత్తం సామాను రెండు రైస్ బ్యాగులు పల్లి నూనె ప్యాకెట్లు పప్పు మొదలగు సామాను అందజేశారు వారితో పాటు గ్రామ యువకులు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు

# అడవి పంది అడ్డు రావడంతో.. కింద పడి ఒకరి మృతి

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి**

బైక్‌కు అడవి పంది అడ్డు రాగా అదుపు తప్పి కిందపడి లిఫ్ట్ ఇరిగేషన్ పంప్‌హౌస్ ఆపరేటర్ మృతి చెందాడు.ఈ ఘటన మారంపల్లి లిఫ్ట్ ఇరిగేషన్? పంప్‌హౌస్ సమీపంలో చోటు చేసుకుంది.

**మారంపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పంప్‌హౌస్ వద్ద..**

ఎస్సై వినయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. డొంకేశ్వర్ మండల పరిధిలోని గంగా సముందర్ అనే గ్రామానికి చెందిన సాకలి ఉస్సన్న (45) ఎనిమిది నెలలుగా మారంపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ హౌస్ వద్ద ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. ఎప్పటిలాగే తన బైక్‌పై పంప్ హౌస్‌కు వెళ్లాడు. సోమవారం సాయంత్రం 4 గంటలకు డ్యూటీ అయిపోగానే తిరిగి ఇంటికి వస్తుండగా లిఫ్ట్ రోడ్డు గుట్ట ప్రాంతంలో ఎదురుగా అడవి పంది అడ్డు రావడంతో వాహనం అదుపుతప్పి మట్టి రోడ్డుపై కింద పడిపోయాడు.ఈ ప్రమాదంలో ముఖానికి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్తుడు మైస సంతోష్ ఇచ్చిన సమాచారంతో మృతుడి మేనల్లుడు మేరా అనిల్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని గుర్తించాడు. అనిల్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## సెర్వైకల్ నొప్పితో బాధపడుతున్నారా?



ఈ డిజిటల్ యుగంలో చాలా మంది గంటల తరబడి కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్‌పై పని చేస్తారు. దీని వల్ల మెడ, భుజాలపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ కారణంగా చాలా మంది సెర్వైకల్ స్పాండిలైటిస్ లేదా మెడ నొప్పి సమస్యను ఎదుర్కొంటారు. ఈ డిజిటల్ యుగంలో చాలా మంది గంటల తరబడి కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్‌పై పని చేస్తారు. దీని వల్ల మెడ, భుజాలపై ఒత్తిడి పెరుగుతుంది. ఈ కారణంగా చాలా మంది సెర్వైకల్ స్పాండిలైటిస్ లేదా మెడ నొప్పి సమస్యను ఎదుర్కొంటారు. మెడలో బిగుసుకుపోవడం, భుజాలలో ఒత్తిడి, తలనొప్పి, వీపు నొప్పి వంటివి సెర్వైకల్ లక్షణాలుగా ఉండవచ్చు. సెర్వైకల్ నొప్పిని తగ్గించడానికి మీరు కొన్ని వ్యాయామాల సహాయం తీసుకోవచ్చు. ఈ వ్యాయామం మెడ బిగుసుకుపోవడాన్ని తగ్గిస్తుంది. కండరాలను సడలిస్తుంది. ఈ వ్యాయామం చేయడానికి నిటారుగా కూర్చోండి లేదా నిలబడండి. ఆ తర్వాత మెడను నెమ్మదిగా ముందుకు వంచండి. ఆపై వెనుకకు వంచండి. ఈ ప్రక్రియను 5 నుండి 10 సార్లు చేయండి. దీని వల్ల సెర్వైకల్ నొప్పి తగ్గవచ్చు. ఇది మెడ సౌలభ్యాన్ని పెంచుతుంది. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఈ వ్యాయామం చేయడానికి తలను నెమ్మదిగా కుడి వైపుకు తిప్పండి. కొన్ని సెకన్ల పాటు ఆపండి. ఆ తర్వాత తలను ఎడమ వైపుకు తిప్పండి. రెండు దిశలలో ఒక్కొక్కటి 5 సార్లు చేయండి. ఇది మెడ పక్కని కండరాలకు ఉపశమనం కలిగిస్తుంది. తలను నెమ్మదిగా కుడి వైపుకు వంచండి (చెవిని భుజం వైపు తీసుకురండి). 10 సెకన్ల పాటు ఆపండి. ఆపై ఎడమ వైపుకు పునరావృతం చేయండి. ఈ ప్రక్రియను 3-4 సార్లు చేయండి. ఈ భంగిమ మీ మెడ స్థానాన్ని మెరుగుపరుస్తుంది. సెర్వైకల్ నొప్పిని తగ్గిస్తుంది. దీన్ని చేయడానికి మీ వీపు, మెడను నిటారుగా ఉంచండి. ఆపై గడ్డాన్ని మెడ వైపు నెమ్మదిగా లోపలికి లాగండి. 5 సెకన్ల పాటు ఆపి, ఆ తర్వాత సాధారణ స్థితికి తిరిగి వెళ్లండి. దీన్ని 10 సార్లు పునరావృతం చేయండి.

## బీపీతో ఇబ్బందిపడుతున్నారా?

రక్తపోటు రోగులు తరచుగా బలహీనతను అనుభవిస్తారు. అలాంటి సమయాల్లో అరటిపండు శరీరానికి ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెర ద్వారా శక్తిని అందిస్తుంది. అరటిపండు.. ప్రతి సీజన్‌లో ప్రతిచోటా సులభంగా లభించే పండు. ఇది ఒక సూపర్ ఫుడ్. వైద్యుల నుండి డైటీషియన్ల వరకు అందరూ రోజూ తినాలని సిఫార్సు చేస్తారు. ముఖ్యంగా బిపి రోగులకు ఇది ఒక దివ్యౌషధం లాంటిది. బీపీ రోగులు రోజూ ఒక అరటిపండు తినాలని వైద్యులు సలహా ఇస్తారు. వైద్యులు ఇచ్చిన ఈ చిన్న సలహా అధిక రక్తపోటు రోగుల జీవితాన్ని మార్చగలదు. అయితే బీపీ ఉన్నవారికి అరటిపండు ఎందుకు అంత ప్రత్యేకమైనదో? అరటిపండులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది సోడియంను సమతుల్యం చేస్తుంది. రక్తపోటును సహజంగా నియంత్రిస్తుంది. అధిక బీపీకి పొటాషియం సహజ శత్రువు అని వైద్యులు అంటున్నారు. ఒక మధ్య తరహా అరటిపండులో దాదాపు 422ఎమ్జి పొటాషియం ఉంటుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ ఫిజియాలజీ-రీనల్ ఫిజియాలజీలో ప్రచురితమైన ఒక కొత్త అధ్యయనంలో అధిక పొటాషియం తీసుకోవడం అనుకరణ కాలియురేసిస్, నాట్రియురేసిస్, బీపీని గణనీయంగా తగ్గిస్తుందని కనుగొంది. ఎక్కువ సోడియంతో కూడా ప్రయోజనాలను పొందవచ్చు. రక్తపోటు రోగులు తరచుగా బలహీనతను అనుభవిస్తారు. అలాంటి సమయాల్లో అరటిపండు శరీరానికి ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి సహజ చక్కెర ద్వారా శక్తిని అందిస్తుంది. అది కూడా ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా. అందుకే దీనిని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. బీపీ రోగులకు ఇది ప్రయోజనకరంగా ఉంటుంది. అరటిపండును ఒక పరిపూర్ణ ఆరోగ్య చిరుతిండిగా పరిగణిస్తారు. అరటిపండు రుచికరమైనది మాత్రమే కాదు తక్కువ కేలరీలు, అధిక పోషకాలు కలిగిన పండు కూడా. మీరు దీన్ని ఉదయం ఎప్పుడైనా తినవచ్చు. స్నాక్స్ సమయంలో లేదా నడక తర్వాత. దీనివల్ల శరీరానికి మంచి శక్తి, పోషకాలు లభిస్తాయి. అరటిపండ్లలో ఉండే విటమిన్ బి6, మెగ్నీషియం రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడతాయి. ప్రతిరోజూ ఒక అరటిపండు తినడం వల్ల మనసు కూడా రిలాక్స్‌గా ఉంటుంది. దీనివల్ల అనేక సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. అరటిపండులో ఉండే డైటరీ ఫైబర్ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడటమే కాకుండా కొలెస్ట్రాల్‌ను సమతుల్యం చేస్తుంది. ఇది మీ గుండె ఆరోగ్యానికి బూస్టర్‌గా కూడా పనిచేస్తుంది.



# ఫ్రీ పోలీస్ ట్రైనింగ్ నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ప్రారంభించిన సీపీ
















- **నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణను సీపీ సాయి చైతన్య సోమవారం ప్రారంభించారు.**

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**

నిజామాబాద్ నిరుద్యోగ యువతకు పోలీస్? శాఖ అండగా నిలిచింది. 60 రోజుల ప్రీ-రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమాన్ని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య సోమవారం ప్రారంభించారు. 200 మంది అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించనున్నారు.పోలీస్ ఉద్యోగాలను లక్ష్యంగా చేసుకుని పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రీ-రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని గిరిరాజు ప్రభుత్వ కాలేజీ ఆడిటోరియంలో సీపీ ప్రారంభించారు. కానిస్టేబుల్, సబ్-ఇన్‌స్పెక్టర్ తదితర ఉద్యోగాలను సాధించాలనే లక్ష్యంతో ఉన్న నిరుద్యోగ యువతకు నాణ్యమైన శిక్షణ, సరైన మార్గదర్శకత్వం అందించడంతో పాటు పోటీ పరీక్షలను సమర్థవంతంగా ఎదుర్కొనే విధంగా వారిని తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 60 రోజుల పాటు ఉచిత శిక్షణఈ ప్రీ-రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమం 60 రోజుల పాటు కొనసాగుతుంది. హైదరాబాద్‌కు చెందిన భాగ్య కిరణ్ ఇన్?స్టిట్యూట్ ఆధ్వర్యంలో అధ్యాపకులు, నిపుణులతో శిక్షణ అందించనున్నారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు శిక్షణ తరగతులు సాగుతాయని సీపీ తెలిపారు. యువత లక్ష్యాన్ని సాధించాలిసీపీ సాయిచైతన్య మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతకు సరైన మార్గదర్శకత్వం అందించడం పోలీస్ శాఖ సామాజిక బాధ్యతలో భాగమని తెలిపారు. పోలీస్ ఉద్యోగాలను సాధించాలనే లక్ష్యంతో ఉన్న యువతకు ఆర్థిక భారం లేకుండా నాణ్యమైన శిక్షణ అందించాలనే ఉద్దేశంతో ఈ ఉచిత ప్రీ-రిక్రూట్‌మెంట్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ 60 రోజుల శిక్షణను సద్వినియోగం చేసుకొని లక్ష్యాన్ని సాధించాలన్నారు.

# హామీలు అమలు చేయాలి.. కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్ ధర్నా

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

బీఆర్ఎస్ ధర్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్?ఎస్? నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్? ఎదుట ధర్నా చేశారు. అనంతరం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా ఆధ్వర్యంలో బీఆర్?ఎస్? నాయకులు నిరనస తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ 420 హామీలు, 13 డిక్లరేషన్ లు, 6 గ్యారెంటీల పేరుతో నమ్మించి అధికారంలోకి వచ్చిందన్నారు. 100 రోజుల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని చెప్పి వెయ్యి రోజులు పూర్తి అయిన ఇప్పటి దాకా ఒక్క హామీ పూర్తి కాలేదని మండిపడ్డారు. వెంటనే హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.టిఆర్ఎస్ ధర్నా తులం బంగారం ఇవ్వాలి కాంగ్రెస్ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లు మహిళలకు ప్రతి నెలా రూ.2500, కల్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం ఇవ్వాలని బిగాల డిమాండ్? చేశారు. ప్రతి పంటకు రైతు భరోసా, కొరత లేకుండా ఎరువుల పంపిణీ, పంటలకు బోనస్, 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ అందించాలన్నారు. అర్హులైన నిరుద్యోగ యువతకు, నిరుద్యోగ భృతి, ఉద్యోగం, జాబ్ క్యాలెండర్ అమలు చేయాలని పేర్కొన్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## నాని 'ది ప్యారడైజ్' విడుదల వాయిదా? సెప్టెంబర్ 24పై అనుమానాలు!




నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా నటిస్తున్న యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' విడుదల తేదీపై మళ్లీ నీలినీడలు కమ్ముకున్నాయి. ముందుగా ప్రకటించిన ప్రకారం సెప్టెంబర్ 24న ఈ చిత్రాన్ని విడుదల చేయాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల వాయిదా పడే అవకాశం ఉందని టాలీవుడ్‌లో జోరుగా ప్రచారం జరుగుతోంది. పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం కారణంగా సినిమాను అక్టోబర్ 1వ తేదీకి మార్చాలని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది.ఫిల్మ్ నగర్ వర్గాల సమాచారం ప్రకారం, 'ది ప్యారడైజ్' క్లైమాక్స్‌లో భారీ స్థాయిలో వీఎఫ్ఎక్స్, సీజీ వర్క్ ఉంది. ఈ గ్రాఫిక్స్ పనులు అనుకున్న సమయానికి పూర్తి కావడం లేదని, అందుకే విడుదల తేదీని వాయిదా వేయాలనే ఆలోచనలో ఉన్నారని అంటున్నారు. నిర్మాత సుధాకర్ చెరుకూరి ఒక్క క్లైమాక్స్ సీజీ వర్క్ కోసమే సుమారు రూ.2 కోట్లు ఖర్చు చేస్తున్నారని, నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీ పడకూడదనే ఉద్దేశంతోనే ఈ జాప్యం జరుగుతోందని సమాచారం.ఒకవేళ ఈ సినిమా అక్టోబర్ 1కి వాయిదా పడితే, బాక్సాఫీస్ వద్ద ఆసక్తికర పోటీ నెలకొననుంది. నాగవంశీ నిర్మించిన 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం. 47' అక్టోబర్ 2న విడుదల కానుంది. విశేషమేమిటంటే, 'ది ప్యారడైజ్' నైజాం హక్కుల్లో నాగ వంశీకి 25 శాతం వాటా ఉంది. గతంలో 'ది ప్యారడైజ్' కోసం ఆయన తన సినిమాను వాయిదా వేసుకున్నారు. ఇప్పుడు ఈ రెండు చిత్రాలు దాదాపు ఒకేసారి విడుదలయ్యే పరిస్థితి ఏర్పడుతోంది. అక్టోబర్ రెండో వారంలో విజయ్ దేవరకొండ 'రణబాలి', సూపర్ స్టార్ రజనీకాంత్ 'జైలర్ 2' వంటి పెద్ద సినిమాలు కూడా రానుండటంతో పోటీ మరింత తీవ్రంగా ఉండనుంది.ఇప్పటికే 'ప్యారడైజ్' సినిమా రెండుసార్లు వాయిదా పడింది. తొలుత మార్చి 26, ఆ తర్వాత ఆగస్టు 21 తేదీలను ప్రకటించి, చివరకు సెప్టెంబర్ 24ను ఖరారు చేశారు. ఇప్పుడు మరోసారి వాయిదా పడితే ఇది మూడోసారి అవుతుంది. ఇది డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే, ఈ వాయిదా వార్తలపై చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ప్రస్తుతానికి సెప్టెంబర్ 24నే అధికారిక విడుదల తేదీగా ఉంది. త్వరలోనే నాని చిత్రబృందంతో సమావేశమై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. రాబోయే కొద్ది రోజుల్లో దీనిపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## పారిశ్రామిక విప్లవంలాగే ఏఐ.. ఆలోచించే ఉద్యోగాలను తినేస్తుంది: ఆర్జీవీ



విలక్షణ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రాకతో మానవ మేధస్సుకు, సృజనాత్మకతకు ముప్పు పొంచి ఉందని హెచ్చరించారు. ఒకప్పుడు పారిశ్రామిక విప్లవం శారీరక శ్రమతో కూడిన ఉద్యోగాలను ఎలా అయితే తుడిచిపెట్టిందో, ఇప్పుడు ఏఐ ఆలోచనతో కూడిన ఉద్యోగాలను కనుమరుగు చేస్తుందని జోస్యం చెప్పారు.ఈ అంశంపై తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో వర్మ ఓ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. "ఏఐని వెంటనే అందిపుచ్చుకోని వారి ఉద్యోగాలే ముందుగా కనుమరుగవుతాయి. సాంకేతికత ఎప్పుడూ మన సౌలభ్యం కోసమే రూపొందింది. శారీరక శ్రమ, సమయం వృథా చేసే పనుల నుంచి మనల్ని కాపాడటానికే అది ఉంది. మనం ఎప్పుడూ స్వేచ్ఛా సమయం కోరుకుంటాం. ఇప్పుడు ఏఐ మనకు ఆ స్వేచ్ఛను శాశ్వతంగా ఇచ్చేస్తోంది. మానవులుగా మనకు రెండు ఆస్తులు ఉన్నాయి.. ఒకటి కండబలం, మరొకటి ఆలోచించే మెదడు. పారిశ్రామిక విప్లవం కండబలాన్ని తుడిచిపెడితే, ఇప్పుడు ఏఐ మన మెదళ్లను తుడిచిపెడుతోంది. 'కోరుకున్నది నిజమైతే ప్రమాదం' అని చెప్పినట్లుగా ఇది జరుగుతోంది" అని వర్మ తన పోస్టులో విశ్లేషించారు.ఇలా ఏఐపై తన అభిప్రాయాలను పంచుకున్న వర్మ, ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. మనోజ్ బాజ్‌పేయ్, జెనీలియా దేశ్‌ముఖ్ ప్రధాన పాత్రల్లో 'పోలీస్ స్టేషన్ మే భూత్' అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. దీనితో పాటు 'పోలీస్ కంపెనీ' అనే మరో ఆసక్తికర ప్రాజెక్టును కూడా రూపొందిస్తున్నారు. ఇందులో హర్షవర్ధన్ రాణే ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. 'ఇది డి కంపెనీ కన్నా ప్రమాదకరం' అనేది 'పోలీస్ కంపెనీ' సినిమా ట్యాగ్‌లైన్. అదనపు అధికారాలు చేతికి వచ్చినప్పుడు ఒక పోలీస్ వ్యవస్థ ఎలా ఒక కంపెనీగా మారుతుందనే కథాంశంతో ఈ సినిమా ఉంటుందని వర్మ గతంలోనే వెల్లడించారు. దావూద్ ఇబ్రహీం, చోటా రాజన్‌ల మధ్య విభేదాలు తలెత్తిన తర్వాత ముంబై అండర్‌వరల్డ్‌లో ఏర్పడిన శూన్యత నేపథ్యంలో ఈ కథ సాగుతుందని తెలిపారు. ఇందులో హర్షవర్ధన్ రాణే.. దయా నాయక్ పాత్ర స్ఫూర్తితో రూపొందించిన క్యారెక్టర్‌లో నటిస్తున్నట్లు సమాచారం.



## నా కెరీర్ నాశనం చేసినవారి పతనం చూస్తా: బాలీవుడ్ నటి తనూశ్రీ దత్తా

బాలీవుడ్ నటి, మాజీ మిస్ ఇండియా యూనివర్స్ తనూశ్రీ దత్తా సోషల్ మీడియాలో మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తన జీవితంలో కష్టాలకు, కెరీర్‌లో ఎదుగుదలకు అడ్డుపడిన వారికి తీవ్రమైన హెచ్చరికలు జారీ చేస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక పోస్ట్ పెట్టారు. కర్మ సిద్ధాంతాన్ని ప్రస్తావిస్తూ, తనకు అన్యాయం చేసిన వారు తప్పకుండా పర్యవసానాలు ఎదుర్కొంటారని, వారి పతనాన్ని తాను కళ్లారా చూస్తానని పేర్కొన్నారు. ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

### ఇన్‌స్టాగ్రామ్ పోస్టులో ఏముందంటే..

"నన్ను నా సహజ మార్గం నుంచి పక్కకు తప్పించి, బాధపెట్టిన వారికి చెబుతున్నా. నా వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాలు మళ్లీ అద్భుతంగా పుంజుకుంటాయి. నా తప్పు లేకుండా నన్ను బాధించిన ప్రతి ఒక్కరి పతనాన్ని నేను చూస్తాను" అని తనూశ్రీ రాసుకొచ్చారు. "కర్మ చక్రాలు తిరుగుతున్నాయి. రాబోయే కాలం నాది. నాపై కుట్రలు పన్ని, నన్ను మానసికంగా హింసించి, నాపై నిఘా పెట్టి దాడి చేసిన ఆ దుర్మార్గులు భయంకరమైన శక్తుల చేతిలో చిక్కి శాశ్వతంగా వేధింపులకు గురవుతారు. వాళ్లు చేసిన పాపాలకు వాళ్లే పశ్చాత్తాపపడతారు. వాళ్ల జీవితాలు వాళ్ల కళ్ల ముందే నాశనమవుతాయి" అంటూ తీవ్ర పదజాలంతో హెచ్చరించారు.

### గతంలోనూ ఆరోపణలు

గత నెలలో కూడా తనూశ్రీ తన కెరీర్‌ను కొందరు ఉద్దేశపూర్వకంగా దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. "శత్రు శిబిరానికి చెందిన కొందరు వ్యక్తులు" తనకు పని అవకాశాలు రాకుండా అడ్డుకుంటున్నారని, తనకు మంచి ప్రాజెక్టులు, బ్రాండ్‌ల నుంచి ఆఫర్లు వచ్చినా వాటిని తప్పుదారి పట్టిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.2018లో బాలీవుడ్‌లో సంచలనం సృష్టించిన చీమీశీ ఉద్యమంలో తనూశ్రీ దత్తా కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. 2008లో 'హార్న్ ఓకే ప్లీజ్' సినిమా చిత్రీకరణ సమయంలో సీనియర్ నటుడు నానా పటేకర్ తనతో అసభ్యంగా ప్రవర్తించారని ఆమె బహిరంగంగా ఆరోపణలు చేశారు. అప్పటి నుంచి, ఇండస్ట్రీలో తనకు ఎదురవుతున్న ఇబ్బందుల గురించి ఆమె పలు సందర్భాల్లో గళం విప్పుతూనే ఉన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com